అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సృజన, ఎస్పీ కృష్ణకాంత్

జర్నలిస్టుపై దాడి చేసిన వారిని శిక్షించాలి

- అఖిలపక్ష పార్టీలు, జర్నలిస్టు సంఘాల డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అనంతపురం జిల్లా రాప్తాడు ముఖ్యమంత్రి సభలో పత్రిక వత్తిలో భాగంగా ప్రోగ్రాం కవరేజ్ కు వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని అఖిలపక్ష పార్టీలు, జర్నలిస్ట్ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టు సంఘాలు ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసనకు సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, టిడిపి జిల్లా అధ్యక్షుడు బిటి నాయుడు, సిపిఐ జిల్లా నాయకులు జగన్నాథం, ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా కన్వీనర్ నాగేంద్ర, ఎపిడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు కొండప్ప, జిల్లా నాయకులు శ్రీనివాసులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టు సంఘాల జెఎసి ఆధ్వర్యంలో కూడా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జెఎసి కన్వీనర్ టిజి.ప్రసాద్ కన్వీనర్లు రామకృష్ణ, జి.సత్తార్, సాయి కుమార్ నాయుడు, పానుగంటి చంద్రయ్య, సత్యనారాయణ, పరమేష్, ఇస్మాయిల్, అశోక్ గౌడ్, విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధి లాగా ఉన్న జర్నలిస్ట్ లపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యం పై దాడి చేయడమే అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం అయిన మీడియా ప్రతినిధులు దాడి చేయడం దుర్మార్గపు చర్యగా వారు అభివర్ణించారు. ప్రజాస్వామ్యంలో పాత్రికేయవృత్తి అతి కీలకమైనదని అలాంటి మీడియా ప్రతినిధులు, రిపోర్టర్లు, ఫోటో, వీడియో గ్రాఫర్ లపై దాడులు చేయడం పరిపాటిగా మారిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులు చేస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షిస్తే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగవని అలాంటి పని చేయకపోవడంతోనే రాష్ట్రంలో దాడులు పెరిగిపోతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా కన్వీనర్ టిజి.ప్రసాద్, తదితరులు ఖండించారు. వృత్తిలో భాగంగా వెళ్లిన వ్యక్తిని విచక్షణ రహితంగా దాడి చేయడం దుర్మార్గపు చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాల నాయకులు, జర్నలిస్టులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఉన్న గాంధీ విగ్రహం ముందు నిరసన చేపడుతున్న నాయకులు

ఫోటో జర్నలిస్టు పై దాడి హేయమైన చర్య

రాప్తాడులో సీఎం జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సిద్ధం సభ కవరేజి కోసం వెళ్లిన ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫోటో జర్నలిస్టు కృష్ణపై వైసిపి రౌడీ మూకలు దాడి చేయడం హేయమైన చర్య అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె. బాబు రావు ఓ ప్రకటనలో సోమవారం ఖండించారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక... ప్రశ్నించే వారిపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు.

వెల్దుర్తి : వెల్దుర్తి తహశీల్దార్‌కార్యాలయం దగ్గర విలేకరులు నిరసన తెలిపారు. తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. విలేకరులు సుదర్శన్ రెడ్డి, చంద్రశేఖర్, ఒమేంద్ర, అమీర్, ఈశ్వరయ్య, మారెన్న ,రాజశేఖర్, దస్తు, రామాంజనేయులు, రాజు, శేఖర్ పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న నాయకులు

ఏర్పాట్లు త్వరగా పూర్తి కావాలి

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్లు , రిసెప్షన్ సెంటర్ల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా ఎస్పీతో కలిసి జిల్లా కలెక్టర్ లైబ్రరీ బ్లాక్‌ను పరిశీలించారు. 8 నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాళ్ళు, రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో ఇంజినీరింగ్ బ్లాక్ లో 4 నియోజకవర్గాలు, లైఫ్ సైన్స్ బ్లాక్ లో 2 నియోజకవర్గాలకు ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాళ్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. మిగిలిన 2 నియోజకవర్గాలైన పత్తికొండ, మంత్రాలయాలకు స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాళ్ళ ఆడిటోరియంకు బదులుగా లైబ్రరీ బ్లాక్‌లో ఏర్పాటు చేయనున్నామన్నారు. మొదటి అంతస్తులో మంత్రాలయం, మూడవ అంతస్తులో పత్తికొండ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాళ్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. లైబ్రరీ బ్లాక్‌లో ఉన్న పుస్తకాలు, ర్యాక్‌లు కూడా భద్రతతో కూడిన గదిలో ఏర్పాటు చేయించే విధంగా చర్యలు తీసుకుంటామని, అదే విధంగా లైబ్రరీ బ్లాక్ ఎదురుగా ఉన్న చెట్లను తొలగించడానికి కూడా అభ్యంతరాలు పెట్టకూడదని యూనివర్సిటీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎందుకంటే రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేయుటకు ఇబ్బందికరంగా ఉంటుందని ఎన్నికల ప్రక్రియ పూర్తి అవ్వగానే ఇప్పుడు ఎన్ని చెట్లు తొలగిస్తామో అంతకు మించి చెట్లను నాటే విధంగా కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. లైఫ్ సైన్స్ బ్లాక్ 4వ అంతస్తులో ఉన్నటువంటి 2 లెక్చర్ హాల్స్ చిన్నగా ఉన్నందున కౌంటింగ్ సెంటర్ ఏర్పాటుకు వీలుగా 2 లెక్చర్ హాల్స్ మధ్యలో ఉన్న గోడను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పి జి.కృష్ణకాంత్, రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ అంకన్న, టిడ్కో ఎస్ఇ రాజశేఖర్, ఆర్అండ్‌బి ఎస్ఇ నాగరాజు, పత్తికొండ ఆర్‌డిఒ రామలక్ష్మి, రాయలసీమ యూనివర్సిటీ లైబ్రేరియన్ నాగభూషణం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మరమ్మతులు పూర్తి చేయాలి

కలెక్టరేట్ లో జరుగుతున్న మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని రెవెన్యూ విభాగం, సునయన ఆడిటోరియంలో జరుగుతున్న మరమ్మతు పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని మరమ్మత్తు పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యతతో జరిగేలా చూడాలని, ఎలక్ట్రిక్ వైర్లు మొత్తం బయటికి కనపడకుండా వైరింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తదితర పనుల గురించి జిల్లా కలెక్టర్‌కు ఆర్అండ్‌బి అధికారులు వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఒ మధుసూదన్ రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ నాగరాజు, ఇఇ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించండి

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ల్9–స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించేలా జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం కలెక్టరేట్ లోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలను పునఃరుద్ధరించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. కోట్లు మంజూరు చేసిందన్నారు. అందులో భాగంగా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాల పున్నరుద్ధరణ పనులు చాలా వరకు పూర్తి చేశారన్నారు. పోలింగ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ కు సంబంధించి మొత్తం ఉద్యోగుల డేటాను పూర్తి స్థాయిలో నమోదు చేయాలన్నారు. అదే విధంగా కొంత మంది డిడిఒలు వారి కార్యాలయ సిబ్బందికి అనారోగ్య సమస్యలు ఉన్నాయని వారికి పోలింగ్ విధుల నుంచి మినహాయింపు కల్పించమని డేటా ఎంట్రీలో నమోదు చేస్తున్నారని అలా చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. మినహాయింపునకు సంబంధించి అనుమతి జిల్లా ఎన్నికల అధికారి పరిధిలో మాత్రమే ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సుమారు 24వేల మంది రెగ్యులర్ ఉద్యోగులు ఉండగా, వారిలో ఇప్పటి వరకు 15వేల మంది వివరాలను మాత్రమే నమోదు చేశారన్నారు. మంగళవారం నిర్వహించే నోడల్ అధికారుల సమావేశం నాటికి పూర్తి స్థాయిలో డేటా ఎంట్రీ పూర్తి కావాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిఆర్ఒ, ఖజానా శాఖ డిడి, ఉపాధి కల్పన అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఒ కె.మధుసూదన్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగప్రసన్న లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ సృజన

పాణ్యం బరిలోనే ఉంటాను

- ఆడుదాం ఆంధ్ర కాదు.. ఆడుదాం పాణ్యం
- కార్యకర్తలతో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి- కర్నూలు అగ్రికల్చర్

రానున్న ఎన్నికల్లో టిడిపి పాణ్యం అభ్యర్థిగా బరిలో ఉంటానని టిడిపి అధిష్టానం నుంచి కూడా సానుకూలంగా నిర్ణయం వస్తుందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం బైరెడ్డి ఫంక్షన్ హాల్ లో పాణ్యం నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. బైరెడ్డి మాట్లాడుతూ ఖచ్చితంగా పాణ్యం నుండి బరిలో నిలిచి విజయం సాధించి రియలేస్టేట్ బకాసురాలను ,కబ్జాకోరులను ఇంటికి పంపాలని తెలిపారు. టిడిపి పాణ్యం అభ్యర్థిని ప్రకటిస్తూ త్వరలో నిర్ణయం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి శ్రీకృష్ణుని జన్మస్థలానికి పంపాలన్నారు. అడుదాం ఆంధ్ర కాదు అడుదాం పాణ్యం...అడుదాం నందికొట్కూరు అన్నారు. మద్యం, ఇసుక, రియలేస్టేట్‌లలో రూ. వేల కోట్లు చేతులు మారాయన్నారు. వాటన్నిటిపై నిజానిర్ధారణ జరుగుతుందన్నారు. నిరుద్యోగం పెరిగిపోయిందని చదువుకున్న యువత ఆటోలు నడుపుతున్నారన్నారు. తాగు ,సాగు నీరు లేక ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు .జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపితే కానీ రాష్ట్ర బాగు పడదన్నారు. రాష్ట్ర రాజధాని లేకుండా ఉండే ఒకే ఒక ప్రాంతం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. ఇలాంటి వాటికి అన్నిటికీ పరిస్కారం ప్రభుత్వాన్ని దించడమే అని కార్యకర్తలతో నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును కలిసిన టిజి వెంకటేష్

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కు సంసద్ మహారత్న అవార్డు జ్ఞాపికలను, ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. 2019 నుంచి 2022 వరకు ఆరు శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా అత్యుత్తమ సేవలు అందించిన టిజి వెంకటేష్‌కు ప్రైమ్ పాయింట్ ఫౌండేషన్ సంస్థ అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ తమిళ్ సై సౌందర రాజన్ చేతుల మీదుగా టిజి వెంకటేష్ అందుకున్న విషయం తెలిసిందే.

రాష్ట్రపతిని కలిసిన టిజి.వెంకటేష్

వాలంటీర్ల అభినందన సభలో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

వాలంటీర్ల కృషి అభినందనీయం: ఎమ్మెల్యే శ్రీదేవి

క్రిష్ణగిరి- ప్రజాశక్తి

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే బాధ్యత వాలంటీర్లదేనని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మా అన్నారు. సోమవారం క్రిష్ణగిరి ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో వాలంటీర్లకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో వాలంటీర్లు కీలకమన్నారు కుల మతాలకతీతంగా రాజకీయ భేదం లేకుండా అన్ని వర్గాల లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తూ వాలంటీర్లు ప్రజల ఆదరణ పొందారని వివరించారు. గత టిడిపి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ పేరిట ప్రజలను దోచుకున్నారని ఆరోపించారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా చేశానని చెప్పుకుంటున్న చంద్రబాబు ప్రజలకు గుర్తుండి పోయే ఏ ఒక్క పని కూడా చేయలేదని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీదేవి వాలంటీర్లకు సేవారత్న, సేవా వజ్ర, సేవామిత్రా అవార్డులను అందించి సన్మానించారు. క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి, జడ్‌పిటిసి కేఇ.సుభాషిని, పత్తికొండ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కటారి కొండ మాధవరావు, వైస్ ఎంపిపి బి. సుశీల, క్రిష్ణగిరి ఎంపిటీసీ బి మహాలక్ష్మి కో ఆప్షన్ నెంబర్ నక్కశాలు భీమ్ రెడ్డి జయరాం రెడ్డి సుంకన్న హుస్సేన్ సాహెబ్, బాల మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అరాచక పాలనకు చరమగీతం : గౌరుచరిత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



రాష్ట్రంలో కొనసాగుతున్న వైసిపి అరాచక పాలనకు రాబోయే ఎన్నికలలో చరమగీతం పాడాలని టిడిపి పాణ్యం ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామంలో ఏడవరోజు జామియా మసీదు లైన్‌లలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో పర్యటించి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాల గురించి పాణ్యం గౌరు చరిత రెడ్డి ప్రజలకు వివరించారు. టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కె. పార్వతమ్మ, పాణ్యం వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, మండల నాయకులు లక్ష్మీ కాంత రెడ్డి, మండల ముస్లిం మైనార్టీ నాయకుడు హుస్సేనాపురం మహబూబ్ బాషా, వైస్ సర్పంచి సమీనా, మండల తెలుగు యువత అధ్యక్షుడు సామన్న తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సభకు భారీగా తరలి వచ్చిన ప్రజలు

సిసి రోడ్లు, కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే , మేయర్ శంకుస్థాపన

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

సిఎం ముఖ్యమంత్రి బయటకు వస్తే జనం సునామిలా వస్తారని రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అత్యధి మెజార్టీలో విజయం సాధిసాని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ.హాఫీజ్‌ఖాన్ అన్నారు. సోమవారం మేయర్ బివై.రామయ్య నాయకత్వంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మేయర్, ఎమ్మెల్యే ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి నాయకులు వైఎస్.జగన్ బయటకు రారని అంటుంటారని, కాని అనంతపురం సిద్ధం సభకు బయటకు వచ్చాక ఆయనకు చూడటానికి, వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను తెలుసుకోవడానికి రాయలసీమ, ఆంధ్ర ప్రాంతం నుంచి భారీగా తరలివచ్చారని చెప్పారు. లక్షలాది మందితో అనంపురం రాప్తాడు సభ విజయవంతం అయిందని తెలిపారు. ఈసభకు వచ్చిన జనాన్ని చూశాక మరోసారి వైఎస్.జగన్ ముఖ్యమంత్రి అవుతారనే నమ్మకం ఏర్పడిందన్నారు.

కర్నూల్ నగరంలోని 46వ వార్డు పరిధిలో నరసింహారెడ్డి నగర్‌లో రూ.1.20 కోట్ల అంచనాలతో సీసీ కాలువలు, రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని స్థానిక కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ నగరూరు శ్రీనివాసరావుతో కలిసి వైసిపి నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి ముఖ్య నాయకులు, సచివాలయం సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సిసి రోడ్లు, కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నఎమ్మెల్యే , మేయర్

48వ వార్డులో డబ్ల్యుబిఎం రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన

నగరంలోని 48వ వార్డులో సుంకేసుల రోడ్డు నుంచి సిరి నోబుల్ ఆసుపత్రికి ఎదురుగా అమీర్ హైదర్ ఖాన్ నగర్‌కు వెళ్లే రోడ్డులో డబ్ల్యుబిఎం రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ నిధులు రూ.80 లక్షల అంచనాలతో వైసిపి నాయకులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు సిహెచ్ మద్దయ్య, తెలుగు అనిల్, వార్డ్ ఇన్చార్జి ఖాళీద్, గౌస్, నసీర్, షాషా, రషీద్, హమీద్, అబ్దుల్లా, జకీర్, ఫయాజ్, ఆశం, మాబాషా, సయ్యద్, సచివాలయం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టు పై దాడి హేయమైన చర్య

ఎపిడబ్ల్యుజెఫ్ ఆధ్వర్యంలో ధర్నా

పాణ్యం నియోజకవర్గం కార్యదర్శి నీలం సత్యనారాయణ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

అనంతపురం జిల్లా రాప్తాడులో ముఖ్యమంత్రి సిద్ధం సభ సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ పై దాడి హేయమైన చర్య అని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) నాయకులు చంద్రయ్య, పాణ్యం నియోజకవర్గం కార్యదర్శి నీలం సత్యనారాయణ, కల్లూరు మండల కమిటీ కార్యదర్శి పరమేష్‌లు పేర్కొన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) కల్లూరు మండలం కమిటీ ఆధ్వర్యంలో కల్లూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట జిల్లా నాయకులు మల్లికార్జున అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. నాయకులు చంద్రయ్య, నీలం సత్యనారాయణ, పరమేష్ మాట్లాడారు. ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఘటన స్థలంలో కృష్ణపై దాడి జరుగుతున్నా పోలీసులు కట్టడిచేయలేని దుస్థితిలో ఉండడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా తక్షణమే కృష్ణపై దాడికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా జర్నలిస్ట్ లకు న్యాయం జరిగేలా జర్నలిస్ట్ ల రక్షణ చట్టం అమలుచేయాలని వారు డిమాండ్ చేశారు. కల్లూరు మండలం కార్యదర్శి పరమేష్ మాట్లాడారు. అనంతరం కల్లూరు తహసీల్దార్ మునివేలుకు వినతిపత్రం అందచేశారు. కల్లూరు మండలం కమిటీ కోశాధికారి శ్రీనివాసులు, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, శేఖర్, లక్ష్మినారాయణ, సునీల్, దేవరాజు, జనార్దన్, విజయ్ కుమార్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎపిడబ్ల్యుజెఫ్ నాయకులు

పత్తికొండ: ఫోటోగ్రాఫర్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని పత్తికొండ నియోజకవర్గ ఎపియుడబ్ల్యుజె అధ్యక్షుడు ఎం.సాల్ రంగడు డిమాండ్ చేశారు. పత్తికొండ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్ నుండి పురవీధుల గుండా పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి నాలుగు స్తంభాల కూడలిలో నిరసన తెలిపారు. జర్నలిస్టు నాయకుడు ఎం.రంగన్న , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, సిపిఎం సీనియర్ నాయకులు రంగారెడ్డి టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు పి.రామనాయుడు జనసేన పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

తహశీల్దార్ వినతిపత్రం ఇస్తున్న ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సువర్ణరాజు

రాఘవేంద్ర పోరాటానికి అండగా నిలుస్తాం

ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు

ప్రజాశక్తి-మద్దికేర

ప్రభుత్వం కొనుగోలు చేసిన దళితుల భూమిని దళితులకే పంచాలని పోరాటం చేస్తున్న రాఘవేంద్రకు అండగా ఉంటామని ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు అన్నారు. సోమవారం మద్దికేరలో తమ భూములు తమకే ఇవ్వాలని ఎపిఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. అక్కడ వారితో పరిస్థితులు అడిగి తెలుసుకుని ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లారు. తహశీల్దార్ రజాక్‌వలికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దికేరలో 2008 సంలో సోషల్ వెల్ఫేర్ నిధులతో దళితుల కోసం నాలుగు ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. అప్పటినుంచి అగ్రవర్ణాలు ఇతర కులాల నాయకులు కన్నేసి ఆ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేశారన్నారు. అప్పటినుంచి రాఘవేంద్ర ఆ ప్రయత్నాలను అడ్డుకుంటునే ఉన్నారన్నారు. ప్రస్తుతం పాలకులు ఆ భూమిని ఎలాగైనా చేజిక్కించుకోవాలని అన్ని కులాలకు పట్టాలు ఇవ్వాలని ప్రయత్నం మొదలు పెట్టారన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు తమ అక్రమాల కోసం దళితులభూమిని ఇతరులకు ఇప్పించేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కూడా దళితుల పట్ల సాను కూలంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దళితుల కోసం కొనుగోలు చేసిన భూమిని వారికే పంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎపిఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు. ఎపిఎంఆర్‌పిఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు విజయ జ్యోతి, జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, జగన్నాథ్, సంజీవ్ కుమార్, బొజ్జన్న, మహిళలు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలోని వైసిపి కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరయిన రూ.3 లక్షల నగదు చెక్‌ను లబ్ధిదారుడు యం.క్రాంతి కుమార్‌కి కర్నూల్ ఎమ్మెల్యే ఎంఎ హాఫీజ్ ఖాన్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు లబ్ధిదారుడు ధన్యవాదాలు తెలియజేశారు.

హిందూత్వ రాజకీయాలతో రాజ్యమేలుతున్న బిజెపి

- ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

ప్రజాశక్తి - నందవరం

'విభజించు-పాలించు సిద్ధాంతంతో, హిందుత్వ రాజకీయాలతో బిజెపి రాజ్యమేలుతోందని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి విమర్శించారు. గురజాల గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులకు రూ.1.25 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, వైసిపి ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక భూమి పూజ చేశారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ పూజారుల చేత శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయ నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరలోనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సర్పంచి వీరస్వామి ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని, వైసిపి ఇన్‌ఛార్జీ బుట్టా రేణుకను సన్మానించారు. దేవాలయం పునర్నిర్మాణం కోసం దేవదాయశాఖ రూ.కోటి, దేవాలయం తరఫున రూ.18 లక్షలు, దాతల ద్వారా రూ.6.50 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు ఇఇ దినేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ ద్వారా హిందుత్వ వాలంటీర్లను తయారు చేసి బిజెపికి అందించి హిందూత్వాన్ని పెంచుతోందని విమర్శించారు. ఎంతోమంది హిందూ, ముస్లిం రాజులు దేవాలయాలు నిర్మించినా ప్రచారం చేసుకోలేదని తెలిపారు. కేవలం ఒక్క అయోధ్యలో రామాలయం నిర్మించి బిజెపి హిందూత్వ ప్రచారం చేసుకుందని విమర్శించారు. భారతదేశం అన్ని మతాలకూ నిలయమని, కేవలం ఒక్క మతాన్ని మాత్రమే ప్రజలపై రుద్ది బిజెపి ఓట్లను అడుగుతోందని తెలిపారు. భారతదేశం ఒకే మతానికి చెందినదని ప్రధాని మోడీ బహిరంగంగా చెప్పగలరా అని ప్రశ్నించారు. దేశంలోని మత రాజకీయాలను పక్కనపెట్టి అభివృద్ధికి కృషి చేయాలని హితవు పలికారు. సర్పంచి వీరస్వామి, కమిటీ ఛైర్మన్ నరసింహులు, వైసిపి నాయకులు నరసింహారెడ్డి, పరమేష్, అత్తావుల్లా, రాజారెడ్డి, జాన్, నరసింహులు, రాజేష్, నాగప్ప పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక

సంక్షేమ వారధులు.. వాలంటీర్లు

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి
- వాలంటీర్లకు వందనం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

వాలంటీర్లు సంక్షేమ వారధులని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో 'వాలంటీర్లకు వందనం' నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ పాల్గొని మాట్లాడారు. వాలంటీర్లు ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడంలో కీలకమన్నారు. కులమతాలకతీతంగా రాజకీయ భేదం లేకుండా అన్ని వర్గాల లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తూ వాలంటీర్లు ప్రజల ఆదరణ పొందారని వివరించారు. పేదల పక్షాన నిలబడి వారి ముఖాల్లో చిరునవ్వులు నిలిచేలా.. లంచాలకు, వివక్షకు తావు లేకుండా డెలివరీ మెకానిజంలో భాగమయ్యారని తెలిపారు. గ్రామ సచివాలయాలకు, ప్రజలకు మధ్య సంధానకర్తలుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ పేరిట ప్రజలను దోచుకున్నారని విమర్శించారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేశానని చెప్పుకుంటున్న చంద్రబాబు ప్రజలకు గుర్తుండి పోయే ఒక్క పని కూడా చేయలేదన్నారు. 37 సచివాలయాలకు గాను బసాపురం గ్రామానికి చెందిన జ్యోతి, బైచిగేరి గ్రామానికి చెందిన రంగన్న, గనేకల్ గ్రామానికి చెందిన బోయ అంజినమ్మకు 'సేవా వజ్ర' అందజేశారు. బసాపురం గ్రామానికి చెందిన జయమ్మ, బైచిగేరి గ్రామానికి చెందిన నాగలక్ష్మి, పెద్దతుంబలం-1 గ్రామానికి చెందిన చిన్ని రామలక్ష్మి, సంతేకుడ్లూరు 1-2 గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ, సుమదాస్‌కు 'సేవారత్న' అందజేశారు. మిగతా వారికి 'సేవామిత్ర' ప్రశంసా పత్రాలు, మెడల్స్, నగదు పురస్కారాలు అందించి శాలువాలతో సన్మానించారు. ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ శేఖర్, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, కృష్ణ, నాగరాజ్, విజయలక్ష్మి, సర్పంచులు ప్రహ్లాద యాదవ్, రాము, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, మండగిరి మాజీ సర్పంచి శేషిరెడ్డి, సాదాపురం మురళి, గురునాథరెడ్డి పాల్గొన్నారు.

వాలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

యువకుని అకాల మృతి

- తల్లిదండ్రులకు కడుపు కోత మిగిల్చడమే
- టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

కడుపునొప్పి అంటూ యువకుడు రమేష్ (24) అకాల మృతి చెందడం తల్లిదండ్రుల కడుపుకోత మిగిల్చడమే అవుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందిన కరణం రామారావు కుమారుడు రమేష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామారావు దంపతులకు ఉన్న ఒక్కగానొక్క కుమారుడు రమేష్ కడుపు నొప్పితో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని ఓదార్చారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామని కుటుంబానికి భరోసా ఇచ్చారు. టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, సీనియర్ నాయకులు వ్యాసరాజా స్వామి, అశోక్ రెడ్డి, గురురాజా శెట్టి, విజయరామిరెడ్డి, యోబు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న తిక్కారెడ్డి

అభివృద్ధి పనులు పూర్తిచేసే ఎన్నికలకెళ్తాం

- మున్సిపల్ ఛైర్మన్ శాంత

ప్రజాశక్తి - ఆదోని

ఇప్పటికి 99 శాతం పనులు పూర్తి చేశామని, అన్ని పనులూ పూర్తి చేసే ఎన్నికలకు వెళ్తామని మున్సిపల్ ఛైర్మన్ శాంత, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ జయ మనోజ్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆదోనిలోని 5వ వార్డులో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టే సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మెడికల్ కళాశాల, బైపాస్ రోడ్డు, జగనన్న కాలనీతోపాటు అనేక వార్డుల్లో తాగునీటి వసతి, సిసి రోడ్లు, కల్వర్టులు, డ్రెయిన్లతో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా సాయి ప్రసాద్ రెడ్డిని గెలిపించుకుంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. వైసిపి పట్టణ అధ్యక్షులు బి.దేవా, వార్డు కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి, మున్సిపల్ డిప్యూటీ ఇంజినీర్ నాగభూషణం రెడ్డి, రామకృష్ణా రెడ్డి, మున్సిపల్ అధికారులు చక్రి, ధనుష్, శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్, వీరేష్, షఫీ, సింహం నాగేంద్ర పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ శాంత

సెబ్ పోలీసుల దాడులు

- భారీగా కర్ణాటక అక్రమ మద్యం పట్టివేత

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నారని సమాచారంతో దాడులు చేసి పట్టుకున్నట్లు సెబ్ అధికారులు తెలిపారు. సోమవారం మంత్రాలయం మండలం తుంగభద్ర గ్రామం నుంచి కాచాపురం వెళ్లే రోడ్డులో గల రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద తనిఖీలు చేపట్టారు. ఒక ట్రాక్టర్‌లో కర్ణాటక రాష్ట్రానికి చెందిన 100 బాక్సుల మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్‌ను అరెస్టు చేసి, ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. సిఐ పి.భార్గవ రెడ్డి, ఎస్ఐ ఎన్.సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ గోపాల్, కానిస్టేబుళ్లు లక్ష్మన్న, నరసింహారెడ్డి, భరత్, ఇంటెలిజెన్స్ టీం నరసింహులు, సోమశేఖర్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

అక్రమ మద్యంతో ఉన్న సెబ్ అధికారులు

రథోత్సవంలో పాల్గొన్న నాయకులు, భక్తులు

వైభవంగా శ్రీసిద్ధేశ్వర స్వామి రథోత్సవం

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని హాల్వి గ్రామంలో వెలసిన శ్రీసిద్ధేశ్వర స్వామి రథోత్సవం వైభవంగా సాగింది. సోమవారం ఉదయం నుంచి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి పూజలు చేశారు. మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, స్థానిక నాయకులు చెన్నప్ప, బసవ ప్రభు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. టిడిపి వాల్మీకి నాయకులు గోతుల దొడ్డి ఉల్లిగయ్య, ముత్తు రెడ్డి, రామిరెడ్డి, మాధవరం రామకృష్ణారెడ్డి, సురేష్ నాయుడు పూజలు చేశారు. సాయంత్రం స్వామివారి పల్లకి రథోత్సవం వైభవంగా సాగింది.

విద్యుత్ ప్రమాదంపై విచారణ

- లైన్‌మేన్ సస్పెండ్ - ఎఇకి మెమో

ప్రజాశక్తి-ఆలూరు

ఈనెల 13న ఆలూరు సబ్ డివిజన్ పరిధిలోని కరిడిగుడ్డం గ్రామ అగ్రికల్చర్ లైన్‌లో జరిగిన విద్యుత్ ప్రమాదంపై సోమవారం విజిలెన్స్ అండ్ ఎపిటిఎస్ ఎస్ఐ మౌలియ విచారణ చేపట్టినట్లు ఆలూరు ఎడిఇ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 13న కరిడిగుడ్డం గ్రామంలో అగ్రికల్చర్ ల్యాండ్‌కు ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ లైన్ వర్క్ చేసేటప్పుడు హత్తిబెళగల్ గ్రామానికి చెందిన కాంట్రాక్టు వర్కర్ దివాకర్ విద్యుత్ ప్రమాదంలో గాయపడిన సంఘటనలో లైన్‌మేన్ చంద్రశేఖర్‌ను సస్పెండ్ చేసి, ఎఇకి మెమో ఇచ్చినట్లు తెలిపారు. విజిలెన్స్ అధికారులు విచారణ నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు.

విద్యుదాఘాతంతో ఇంట్లో మంటలు

- రూ.30 లక్షలు నష్టం

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని కరివేముల గ్రామంలోని ఓ ఇంట్లో విద్యుదాఘాతంతో మంటలు వ్యాపించి సుమారు రూ.30 లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. గ్రామస్తులు, విఆర్ఒ రాజన్న వివరాల మేరకు... గ్రామానికి చెందిన కటిక మోహన్ ఇంట్లో సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో విద్యుదాఘాతంతో మంటలు వ్యాపించాయి. ఈ సంఘటనలో ఇంట్లో ఉన్న రూ.15 లక్షల నగదు, 12 తులాల బంగారు, ఇంటి సామగ్రి, ఇంటి డాక్యుమెంట్లు, బట్టలు, ధాన్యం పూర్తిగా కాలిపోయాయి. సుమారు రూ.30 లక్షల నష్టం వాటిల్లింది. ఈ సంఘటనతో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. సంఘటన గురించి తహశీల్దార్‌కు వివరించినట్లు విఆర్ఒ రాజన్న తెలిపారు.

ఇంటింటికీ తాగునీరు

- ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

జల జీవన్ పథకం కింద ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నామని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. సోమవారం కుంభాలనూర్ క్యాంపు-1లో నీటి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది కలుగకుండా జల జీవన్ పథకం కింద స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.లక్షలు మంజూరు చేస్తోందని చెప్పారు. అనంతరం హాల్విలోని సిద్ధేశ్వర స్వామి దేవాలయంలో దర్శించుకుని పూజలు చేశారు. కౌతాళంలోని శ్రీలింగేశ్వర స్వామి నూతన దేవాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. కనకదాసు విగ్రహ ఏర్పాటు కోసం జరుగుతున్న పనులను పరిశీలించారు. వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, ఎంపిపి అమ్రేష్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, మండల కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, నాయకులు రామన్న గౌడ్, చెన్నప్ప, బసవ ప్రభు, అవతారం, కౌతాళం సర్పంచి పాల్ దినకరన్, చౌదరి బసవరాజ్, వడ్డే రాముడు, క్యాంపు సర్పంచి సోమ సుందరి, నాయకులు బుచ్చిరాజు, అనిల్ కుమార్, చక్రవర్తి పాల్గొన్నారు.

నీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి

ఆర్థిక సాయం అందిస్తున్న విరుపాక్షి

బాధిత కుటుంబానికి విరుపాక్షి పరామర్శ

- రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని ఏరూరు గ్రామంలో ఆదివారం అనారోగ్యంతో మృతి చెందిన హనుమంతప్ప కుటుంబాన్ని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బి.విరుపాక్షి పరామర్శించారు. మృతి విషయం తెలుసుకున్న విరుపాక్షి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. మృతుడు హనుమంతప్ప కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.10 వేలు అందజేశారు. ఆ కుటుంబానికి ఏ కష్టమొచ్చినా తన వంతు సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. సర్పంచి వెంకటలక్ష్మి, సర్పంచి భర్త సేనాపతి పాల్గొన్నారు.

రూ.3,180లతో జొన్న కొనుగోలు : ఎఒ

ప్రజాశక్తి - హాలహర్వి

క్వింటా జొన్నలు రూ.3,180లతో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నట్లు ఎఒ శివశంకర్ తెలిపారు. సోమవారం మండలంలోని హాలహర్వి, కామినహాల్, చింతకుంట, బల్లూరు గ్రామాల్లో రైతుల నుంచి జొన్నలు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రబీ సీజన్‌లో రైతులు సాగు చేసిన జొన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. జొన్నకు బహిరంగ మార్కెట్ ధరలు చాలా తక్కువగా ఉన్నాయని, రైతు భరోసా కేంద్రాల దగ్గరే, గోన సంచులతోపాటు రైతులకు రవాణా ఖర్చులు కూడా ఏమీ లేకుండా జొన్నలు కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. మండలంలో 3800 ఎకరాల్లో జొన్న పంటను రైతులు సాగు చేశారని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో ఇప్పటివరకు దాదాపు 1,985 క్వింటాళ్ల జొన్నలు రైతుల నుంచి కొనుగోలు చేశామని తెలిపారు.

రూ.40 లక్షలతో అభివృద్ధి పనులు

- సర్పంచి హైమావతి

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల మేజర్ పంచాయతీలో రూ.40 లక్షల పంచాయతీ నిధులతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసినట్లు సర్పంచి హైమావతి తెలిపారు. రూ.40 లక్షల పంచాయతీ నిధులతో నాయీబ్రాహ్మణ కాలనీ, శ్రీరామ కాలనీ, చాకలి వీధి, అచ్చుగట్ల వీధి తదితర ప్రాంతాల్లో సిసి రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాలను చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. సోమవారం పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్‌తో కలిసి పనులకు భూమి పూజ చేశారు. టిడిపి నాయకులు తిరుపతయ్య నాయుడు, పూజారి చంద్రశేఖర్, రమేష్ నాయుడు, గౌవుండా రహమతుల్లా, నూర్ అహ్మద్, అచ్చుగట్ల ఫక్రుద్దీన్, రంగస్వామి నాయుడు, మదీనా, కొత్తింటి ఫక్రుద్దీన్, అడ్వకేట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పనులకు భూమి పూజ చేస్తున్న సర్పంచి

ఆదోనిలో వినతి పత్రం ఇస్తున్న అంగన్వాడీలు

అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ

ప్రజాశక్తి - ఆదోని

సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ, ప్రాజెక్టు అధ్యక్షులు వరలక్ష్మి, పద్మ డిమాండ్ చేశారు. సోమవారం సిడిపిఒ కార్యాలయ ఇన్‌ఛార్జీ శంకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 42 రోజులపాటు చేపట్టిన సమ్మె నేపథ్యంలో ఇచ్చిన హామీలను జిఒలు విడుదల చేసి అమలు చేయాలని కోరారు. నెలకు రూ.26 వేలు వేతనం పెంచాలని, ఒకే యాప్ ద్వారా వర్క్ చేయించాలని తెలిపారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. మీనా కుమారి, రిజ్వానా, సోమక్క, కరుణ, లలిత, సరోజ, రేణుక, గీత, వీరమ్మ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** సిడిపిఒ కార్యాలయంలో అధికారికి సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ నాయకులు నాగలక్ష్మి, సిఐటియు డివిజన్ కార్యదర్శి బి.రాముడు మాట్లాడారు.

టిడిపి అధికారం చేపట్టమే లక్ష్యం

- బీవీ నాయకత్వంలో కొనసాగుతాం
- టిడిపి ఫ్లోర్ లీడర్ దయాసాగర్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

టిడిపిని అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని, తామంతా బీవీ నాయకత్వంలోనే పని చేస్తామని టిడిపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దయాసాగర్, టిడిపి 23వ వార్డు ఇన్‌ఛార్జీ మహబూబ్ బాషా తెలిపారు. సోమవారం పట్టణంలోని 23వ వార్డు ఇన్‌ఛార్జీ మహబూబ్ బాషా అధ్యక్షతన టిడిపి కుటుంబ సాధికారిత సభ్యుల సమక్షంలో మునెప్ప నగర్‌లోని బాష ఇంట్లో సమావేశం నిర్వహించారు. బూత్ కన్వీనర్ విశ్వనాథ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 60 ఇళ్లకు ఒకరి చొప్పున గృహ సారధులుగా, సాధికార సభ్యులుగా టిడిపి కార్యకర్తలు ఉంటారన్నారు. టిడిపి మేనిఫెస్టోను 120 కుటుంబాలకు చేర్చే బాధ్యత మీదేనని తెలిపారు. 60 కుటుంబాల వార్డులోని సమస్యలను, ఓటర్ల వెరిఫికేషన్, ఓటర్ లిస్ట్ అవకతవకలపై, నమోదుపై, మార్పు, చేర్పులపై దృష్టి సారించాలని చెప్పారు. 50 రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయని, ప్రతి కార్యకర్త సైనికుల్లా ముందుకు దూసుకెళ్లాలని కోరారు. బీవీ.జయనాగేశ్వర రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడాలని తెలిపారు. సీనియర్ నాయకులు మూర్తి స్వామి, సి.చంద్రశేఖర్, మల్లికార్జున స్వామి, 97వ ఇన్‌ఛార్జీ బత్తిన సూరి, 96వ బూత్ ఇన్‌ఛార్జీ బి.సురేంద్ర, బి.రంజిత్ కుమార్ నాయుడు, బి.మంజునాథ్, ఎ.హరి, జి.వీరేష్, సి.రామలింగడు, ఉప్పర ఈరమ్మ, గుండా లక్ష్మీదేవి, బి.అయ్యన్న, ఖాజా, బి.చంద్ర, సి.రామాంజనేయులు, కెభీమన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దయాసాగర్

ఫొటోగ్రాఫర్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

- ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపియుడబ్ల్యుజె నాయకులు

ప్రజాశక్తి- దేవనకొండ

ఈనెల 18న అనంతపురం జిల్లా రాప్తాడులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన 'సిద్ధం' మహాసభలో ఆంధ్రజ్యోతి ఎబిఎన్ ఫొటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎపియుడబ్ల్యుజె, ఎపిడబ్ల్యుజెఎఫ్ మండల నాయకులు పురుషోత్తం గౌడ్, ఖాసీం డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు మండల విలేకరులు, టిడిపి, వామపక్ష పార్టీలు, లోక్‌సత్తా ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ ఈశ్వరయ్య శెట్టికి వినతిపత్రం ఇచ్చారు. ఆంధ్రజ్యోతి, వార్త, విశాలాంధ్ర, ఈనాడు, ఆంధ్ర అక్షర విలేకరులు నాగరాజు, వెంకటేష్, బాబు యాదవ్, దస్తగిరి, పెద్ద ఖాసీం, వామపక్ష పార్టీల నాయకులు, వీర శేఖర్, నరసరావు, టిడిపి నాయకులు రాజశేఖర్ గౌడ్, భాస్కర్, నాగేశ్వరరావు, రాజగోపాల్ గౌడ్, రజా సాబ్, మస్తాన్ పాల్గొన్నారు. **ఆస్పరి** తహశీల్దార్ కార్యాలయం ముందు ఎపియుడబ్ల్యుజె మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం తహశీల్దార్ ఈరమ్మకు వినతిపత్రం అందజేశారు. ఎపియుడబ్ల్యుజె మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీను, మురళీ, జిల్లా కమిటీ సభ్యులు నాగన్న, మండల సభ్యులు తిమ్మన్న, రుపా మోహన్, సంజప్ప, శ్రీనివాసులు, వెంకటేష్, రుబీన్ పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అన్ని జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన చేపట్టారు. డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ రాజాకు వినతిపత్రం అందజేశారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ తాలూకా ఉపాధ్యక్షుడు దండు ఖాజా, ఎపియుడబ్ల్యుజె మండల నాయకులు కరుణాకర్, అక్బర్ వలీ, జర్నలిస్టులు మదన కామరాజు నాయక్, షఫీ, ఈశ్వర్, మన్సూర్, అహ్మద్ హుస్సేన్, బాబు నాయుడు, గజేంద్రారెడ్డి, మద్దిలేటి, రుద్ర పాల్గొన్నారు. **మంత్రాలయం**లోని రాఘవేంద్ర సర్కిల్‌లో ఆందోళన చేపట్టి, తహశీల్దార్ శ్రీధర్ మూర్తికి వినతిపత్రం అందజేశారు. ఎపియుడబ్ల్యుజె నియోజకవర్గ అధ్యక్షులు జయరాజు, ప్రధాన కార్యదర్శి హుసేని, ఆర్గనైజింగ్ సెక్రటరీ సూర్యనారాయణ, కోశాధికారి షాబూవలీ, మండల అధ్యక్షులు భీమరాయ, కార్యదర్శి వెంకటరాజు, ఎపియుడబ్ల్యుజె నాయకులు, జర్నలిస్టులు మాధవ్ రానోజీ, గోవిందు, శ్రీధర్, రాఘవేంద్ర గౌడ్, బసప్ప, రామస్వామి, వెంకటేష్, రామకృష్ణ, రఫీ, శివ, నాగరాజు, మహబూబ్, బాబురావు, రవి, సూరి, రామాంజి, పరమేష్, అనిల్, థామస్, హనుమప్ప పాల్గొన్నారు. అలాగే సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎమ్.డి.అంజిబాబు మండల కన్వీనర్ జయరాజు మాట్లాడారు. యాజమాన్యం చెప్పిన పద్ధతిలో విలేకరి కృష్ణ చేస్తున్న పనికి ఆటంకం కలిగించడమే కాక భౌతికంగా దాడి చేయడం రౌడీయిజానికి నిదర్శనమన్నారు. అలాగే టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడారు. వైసిపి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడులు చేయడం, కేసులు పెట్టడం చేస్తున్నారని విమర్శించారు. రాయలసీమ ప్రాంతానికి ఏం చేశారని సిద్ధం అంటున్నారని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో జగన్‌ను ఇంటికి పంపించడానికి ప్రజలే సిద్ధంగా ఉన్నారని తెలిపారు. **ఆదోని**లోని టిడిపి కార్యాలయంలో టిడిపి ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు మాట్లాడారు. ఎవరిది అభివృద్ధి పాలనో, ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసని తెలిపారు. రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని ఓడించడానికి జనం 'సిద్ధం'గా ఉన్నారని తెలిపారు. **ఎమ్మిగనూరు (రూరల్)** పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో జనసేన తాలూకా నాయకులు, వికలాంగుల సంక్షేమ సంఘాల జెఎసి జిల్లా అధ్యక్షులు బీసీ.నాగరాజు మాట్లాడారు. ఆంధ్రజ్యోతి విలేకరి కృష్ణపై వైసిపికి చెందిన కొందరు గూండాలు దాడి చేయడం అప్రజాస్వామికమని తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని సోమప్ప సర్కిల్‌లో రాస్తారోకో చేపట్టి, తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఎపియుడబ్ల్యుజె తాలూకా అధ్యక్షులు బి.శ్రీనివాస నాయుడు, ప్రధాన కార్యదర్శి చిన్నాకుల నాగరాజు, పట్టణ అధ్యక్షులు పరమేష్ మాట్లాడారు. టిడిపి పట్టణ అధ్యక్షులు సుందర్ రాజు, కొండయ్య చౌదరి, దామ నరసింహులు, మిఠాయి నరసింహులు, దయాసాగర్, మల్లికార్జున, కలీముల్లా, రామకృష్ణ నాయుడు, మధుబాబు, కటారి రాజేంద్ర, దేవేంద్ర, రంగస్వామి గౌడ్, భాస్కర్, హుసేన్ పీరా, బోయ రంగన్న, కదిరికోట ఆదెన్న, ఉప్పర ఆంజనేయులు, అల్తాఫ్, హుస్సేని, కె.మల్లికార్జున, సిపిఐ రంగన్న, తిమ్మగురుడు, రాజీవ్, సిపిఎం రాముడు, సురేష్, మాలమహానాడు మాల నరసన్న, ఎపిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్షులు షబ్బీర్ మద్దతు తెలిపారు. అలాగే జై భీమ్ మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సమతా సైనిక్ దళ్ రాయలసీమ అధ్యక్షులు సి.రంగయ్య మాట్లాడారు. జిల్లా అధ్యక్షులు మల్లేష్, పరమేష్, యువదళం జిల్లా అధ్యక్షులు నల్లన్న, జిల్లా నాయకులు రాముడు, బలరాం, నరసింహ, నరసప్ప పాల్గొన్నారు. **పెద్దకడబూరు**లో వివిధ ప్రజా సంఘాలు, పాత్రికేయ సంఘాలు ధర్నా చేపట్టాయి. సిపిఎం, సిపిఐ, టిడిపి, కాంగ్రెస్ పార్టీల మద్దతుతో ఎపియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మండల కార్యదర్శి తిక్కన్న, సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్, వీరేష్, రాజు, టిడిపి నాయకులు ఏసేపు, ఆంజనేయులు, నరసన్న, సుధాకర్, సందీప్, ఎపియుడబ్ల్యుజె నాయకులు సోమన్న, భీమన్న, పుల్లయ్య, మల్లికార్జున, రామన్న, ఈరన్న పాల్గొన్నారు. **కౌతాళం** తహశీల్దార్ అలెగ్జాండర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎపియుడబ్ల్యుజె మండల అధ్యక్షులు విజయ్, తాలూకా సహాయ కార్యదర్శి ఆరిఫ్, మండల ఉపాధ్యక్షులు అంజి, మండల సభ్యులు దూద్ బాషా, రామాంజనేయులు, ట్రెజరర్ ముక్తార్ బాష, తాలూకా కార్యవర్గ సభ్యులు ఉమేష్ గౌడ్, ముదుకప్ప, సభ్యులు రమేష్, హుస్సేన్ పాల్గొన్నారు. టిడిపి నాయకులు చెన్న బసప్ప, వెంకటపతి రాజు, కొట్రేష్ గౌడ్, రాజానందులు విలేకరిపై దాడిని ఖండించారు.

ఎమ్మిగనూరులో వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టులు, నాయకులు

అధిష్టానం ఆదేశిస్తే ఎమ్మెల్యేగా పోటీ

- ఎల్లార్తి మల్లికార్జున

ప్రజాశక్తి - దేవనకొండ

టిడిపి అధిష్టానం ఆదేశిస్తే ఆలూరు నియోజకవర్గం నుంచి టిడిపి తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేస్తామని టిడిపి నియోజవర్గ సీనియర్ నాయకులు ఎల్లార్తి మల్లికార్జున తెలిపారు. సోమవారం దేవనకొండలో ముందుగా అంబేద్కర్, వాల్మీకి, ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలకే పరిమితమైందని, గ్రామాలను ఏమాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ప్రజా సేవలో ముందు ఉంటామని తెలిపారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం నిత్యావసర, డీజిల్, పెట్రోల్, బస్ చార్జీలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై అదనపు భారం మోపిందని విమర్శించారు. నియోజకవర్గంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, కరువు మండలాలను ప్రకటించినప్పటికీ ఇన్‌పుట్ సబ్సిడీ అందించలేకపోయారని తెలిపారు. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టాలని కోరారు. టిడిపి నాయకులు తిమ్మప్ప, అంజి, ఈరన్న, భీమా, చంద్ర, రవి, మోహన్, శేఖర్, నవీన్, ప్రకాష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు మల్లికార్జున

క్రీడలతో మానసికోల్లాసం

- టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్
విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి- దేవనకొండ

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని టిడిపి మండల కన్వీనర్, ఎంపిటిసి విజయభాస్కర్ గౌడ్ తెలిపారు. సోమవారం మండలంలోని తిప్పతలమర్రి గ్రామ పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థి దశలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్న వారు ఇప్పుడు ఉన్నతమైన క్రీడాకారులుగా రాణిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఎటువంటి సహాయం చేయడానికైనా తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సర్పంచి నాగరాజు గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాజ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మణిపూర్ బాధితుల సహాయార్థం విరాళం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మణిపూర్ బాధితుల సహాయార్థం పట్టణ పాస్టర్స్ కమిటీ ఆధ్వర్యంలో రూ.1,38,970 నగదును విరాళంగా మణిపూర్ పాస్టర్ పావోటీన్ తాంగ్ చాంగ్లెకు అందజేశారు. సోమవారం పట్టణంలోని సెయింట్ ఆండ్రూస్ సిఎస్ఐ చర్చిలో ఎమ్మిగనూరు డివిజన్ ఛైర్మన్, కమిటీ ఉపాధ్యక్షులు చిన బాబు అధ్యక్షతన పట్టణ పాస్టర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మణిపూర్‌లో క్రైస్తవులపై దాడులు అమానుషమని తెలిపారు. నియంత్రించాల్సిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కమిటీ కోశాధికారి రుబెన్, కార్యదర్శి ఏసు దాసు, సెయింట్ పాల్ సిఎస్ఐ చర్చి పాస్టర్ జీవన్ సుకుమార్ పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE Xth METROPOLITAN MAGISTRATE AT :: HYDERABAD
CRL, M.P.No.520 OF 2024
IN
C.C.N.I. 01 OF 2021

BETWEEN:
M/s .Aditya Agritech Private Limited
... Petitioner/Complainant
AND
M/s Muradi Anjaneya Swamy Seeds & Pesticides and another
.... Respondent /Accused
No.1 & 2

PROCLAMATION REQUIRING THE APPEARANCE OF A PERSON ACCUSED U/s.82 of Cr PC

Whereas the complaint has been made before Xth Metropolitan Magistrate: At: Hyderabad that 1) M/s Muradi Anjaneya Swamy Seeds & Pesticides, D.No. 5/125, Near Bus Stand, Bellary Road, Chintakunta Village, Halaharvi Mandal, Kurnool District, Andhra Pradesh-518 348. Rep. by its Proprietor Sri A. Uligappa and 2) Sri A.Uligappa, S/o. Bheema Lingappa, Proprietor of M/s Muradi Anjaneya Swamy Seeds & Pesticides, D.No. 5/125, Near Bus Stand, Bellary Road,Chintakunta Village, Halaharvi Mandal, Kurnool District, Andhra Pradesh-518 348, has committed the offence of U/s.138 of NI Act, punishable under the said section and it has been returned to a warrant of arrest thereupon issued that the said A.Uligappa, S/o.Bheema Lingappa, cannot be found and whereas it has been shown to the satisfaction of the court that the said A.Uligappa, S/o. Bheema Lingappa, as absconded (or is concealing himself to avoid the execution of the said Warrant). Proclamation is hereby made that the above said respondent/absconding accused i.e. A.Uligappa, S/o.Bheema Lingappa, is required to appear at 10.30 A.M., before the Hon'ble Xth Metropolitan Magistrate At: Hyderabad to answer the said complaint on the 8 th day of April, 2024.

//By order of the Court//

Sd/
Xth Metropolitan Magistrate
At : Hyderabad

ప్రజాశక్తి
మంగళవారం 20 ఫిబ్రవరి 2024
5
నంద్యాల

స్పందనలో వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

వేసవి రాకముందే నీటి కష్టాలు

- యనకండ్లలో వారం రోజులుగా నీటి ఎద్దడి - ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- విన్నవించినా పట్టించుకోని అధికారులు

ట్యాంకుల వద్ద నీళ్ల కోసం బిందెలతో క్యూలో ఉన్న ప్రజలు

ప్రజాశక్తి - బనగానపల్లె

వేసవికాలం రాకముందే తాగునీటి కోసం ప్రజలు తల్లడిల్లి పోతున్నారు. గుక్కెడు నీటి కోసం గంటల తరబడి కుళాయిల వద్ద, ట్యాంకుల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొంది. మండలంలోని యనకండ్ల గ్రామంలో గత వారం రోజుల నుండి నీళ్ల రాక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో సుమారు 4 వేల జనాభా ఉంది. గ్రామంలోని బోర్లలో భూగర్భ జలాలు తగ్గడంతో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీలలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. నీళ్ల కోసం గ్రామస్తుల బాధలు వర్ణనాతీతం. బిందె నీటి కోసం పనులు మానుకుని గంటల తరబడి కుళాయిల వద్ద, వాటర్ ట్యాంకుల వద్ద ఉంటున్న పరిస్థితి ఉంది. వారం రోజుల నుండి తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించు కోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప ఎటువంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడం లేదని, ఇప్పటికైనా సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

స్పందన సమస్యలకు సత్వర పరిష్కారం

- జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ోని వైయస్సార్ సెంటినరీ హాల్లో స్పందన - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు డిఆర్ఒ ఎ.పద్మజ జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన సమస్యలను నాణ్యతతో పరిష్కరించడంతో పాటు ఏ ఒక్క దరఖాస్తు రీఓపెన్ కాకుండా చూసుకోవాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా గడువులోపు పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్జీల పరిష్కారంలో నిర్లిప్తతను విడనాడి నాణ్యతతో పరిష్కారం చూపేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. పరిష్కరించలేని సమస్యలకు సరైన కారణాలతో ఎండార్స్ ఇవ్వాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు

- 'నాకు తల్లిదండ్రులు లేరు. భర్త కూడా వికలాంగుడు. ఇద్దరు ఆడపిల్లలు సంతానం. కుటుంబ పోషణ చాలా కష్టమైంది. నేను డిప్లొమా ఇన్ అనస్థీషియా టెక్నీషియన్ పూర్తి చేశాను. నాకు శిశు సంక్షేమ శాఖలో పారామెడికల్ పర్సనల్ పోస్ట్‌ను ఇప్పించగలరు' అని గోస్పాడు మండలం కానాలపల్లి గ్రామ మహిళ ప్రవీణ కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

- 'నేను 2002లో సర్వే 44లో 3.63 ఎకరాల పొలం డీ-పట్టా పొందాను. కానీ ఇంతవరకు ఆన్‌లైన్‌లో పట్టాదారు పాసు పుస్తకాలు రాలేదు. ఆన్‌లైన్‌లో పట్టాదారు పాసు పుస్తకాలు నా పేరు మీద వచ్చేలా చేయగలరు' అంటూ మిడ్తూరు మండలం రోళ్లపాడు గ్రామ మహిళా రైతు శ్రీదేవి అర్జీ అందజేశారు.

ఈ కార్యక్రమంలో మొత్తం 160 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏలోగా పరిష్కరించా లని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ఇంటర్, ఎస్ఎస్‌సి

పరీక్షల నిర్వహణకు పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మార్చి 1 నుండి 20వ తేదీ వరకు ఇంటర్, మార్చి 18 నుండి 30వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, మాల్‌ప్రాక్టీస్ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటినరీ హాలులో ఇంటర్, 10వ తరగతికి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి 52 పరీక్షా కేంద్రాల్లో 28,402 మంది విద్యార్థులు, 10వ తరగతికి సంబంధించి 134 పరీక్షా కేంద్రాల్లో 30,242 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులకు కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. కొలిమిగుండ్ల, సంజామల, గడివేముల, రుద్రవరం, సిరివెళ్ల, నందికొట్కూరు తదితర సమస్యాత్మక పరీక్షా కేంద్రాల వద్ద మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు రెవిన్యూ అధికారులను నియమించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఒకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పారిశుధ్యంతో పాటు తాగునీటి వసతి కల్పించాలని మున్సిపల్ కమిషనర్లను, పంచాయతీ అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అత్యవసర మందులతో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్య అధికారులను ఆదేశించారు. పరీక్షా సమయాల్లో విద్యుత్ నిరంతరం సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు అనుకూలంగా అన్ని రూట్లలో ఆర్టీసి బస్సులు నడపాలని ఆర్‌టిసి అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ కేంద్రాలను మూసివేసేలా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులకు సూచించారు. పరీక్షలు ముగిసిన తర్వాత సమాధాన పత్రాలను పార్సెల్ ద్వారా డిస్పాచ్ చేసేందుకు నిర్ణీత సమయాలకు అనుకూలంగా అనుమతించాలని పోస్టల్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎ.పద్మజ, ఆర్ఐఒ సునీత, డిఇఒ సుధాకర్ రెడ్డి, జిల్లా పరీక్షల కేంద్రం కమిటీ సభ్యులు శంకర్ నాయక్, ఏఎస్‌పి ప్రవీణ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్, ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ఆర్ఎఆర్ఎస్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఆర్ఎఆర్ఎస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డిమాండ్
- ఎడిఆర్ కార్యాలయం వరకు ర్యాలీ, బైఠాయింపు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఆచార్య ఎన్జీరంగా యూనివర్సిటీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్ఏఆర్ఎస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు పుల్లయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు సోమవారం ఏడిఆర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి బైఠాయించారు. అనంతరం ఏడిఆర్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ నాయకురాలు నాగేశ్వరమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మికులు అయ్యన్న, రమణయ్య, దివాకర్, నాగరాజు, చిన్న నరసయ్య, సుజాత, రమ్య, చిన్న వెంకటలక్ష్మి, మాధవి, జ్యోతి, పార్వతి, లీలావతి, హసీనాబాను తదితరులు పాల్గొన్నారు.

ఎడిఆర్‌కు వినతిపత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు, కార్మికులు

ఎబిఎన్ ఫొటోగ్రాఫర్‌పై దాడి అమానుషం

- దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి
- జిల్లా వ్యాప్తంగా ప్రజాసంఘాలు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన
- కలెక్టర్‌కు, తహశీల్దార్‌లకు వినతిపత్రాల సమర్పణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం కార్యక్రమాన్ని కవరు చేసేందుకు వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేయడం అమానుషమని వామపక్ష విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలు, జర్నలిస్టులు పేర్కొన్నారు. ఫొటోగ్రాఫర్‌పై దాడి ఖండిస్తూ జర్నలిస్ట్‌లు, ప్రజా సంఘాల నాయకులు సోమవారం కలెక్టరేట్ ఎదుట రాస్తారోకో నిర్వహించారు. దీంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్థంభించిపోయింది. ఫొటోగ్రాఫర్‌పై దాడి చేసిన వైసిపి దుండగులను కఠినంగా శిక్షించాలని, విలేకర్లపై దాడులు చేయడం సరైంది కాదని జర్నలిస్ట్‌లు పెద్ద ఎత్తున నినందించారు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ మురళి మోహన్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులపై జగన్ ప్రభుత్వం దాడులు చేయించడం మానుకోవాలని, ఇది మంచి సంప్రదాయం కాదని హితవు పలికారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ సిఎం జగన్ రెడ్డి దాడులు చేయించడం మానుకోవాలని, సిఎం రెచ్చగొట్టే ప్రకటనలు చేయడం వల్లనే ఇలాంటి దాడులు జరుగుతున్నాయని అన్నారు. విలేకర్లను పత్రికపేర్లు అడిగి ఆంధ్రజ్యోతి, ఈనాడు అంటే దాడులు చేయడం దారుణమన్నారు. ఈ దాడుల వెనుక సిఎం హస్తం ఉందని అనుమానించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కుమార్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి ఎస్ఎండి రఫీ, రాంబాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, ఎఐటియుసి పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు, జర్నలిస్టులు గిరి, జగన్, **మిగతా 6వ పేజీలో...**

నంద్యాలలో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్న జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు

జిల్లా ఎస్పీకి పుష్ప గుచ్ఛం అందిస్తున్న డిఎస్పి

ఆళ్లగడ్డ డిఎస్‌పిగా షేక్ షర్ఫుద్దీన్ బాధ్యతలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ డిఎస్‌పిగా షేక్ షర్ఫుద్దీన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిఎస్‌పిగా పని చేసిన వెంకటరామయ్య నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్‌పిగా బదిలీ అయ్యారు. పల్నాడు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న షర్ఫుద్దీన్‌ను ఆళ్లగడ్డ డిఎస్పీగా నియమించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి షర్ఫుద్దీన్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్లో శాంతి భద్రతలకు పెద్దపీట వేస్తామని, అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదన్నారు. రాబోవు ఎన్నికలను పురస్కరించుకొని ఆళ్లగడ్డ సబ్ డివిజన్లో ఎన్నికల నియమావళి మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో అల్లర్లు సృష్టించే వారిపై, వివాదాస్పద వ్యక్తులపై గట్టి నిఘా పెడతామని పేర్కొన్నారు. అనంతరం డిఎస్‌పి షర్ఫుద్దీన్ జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డిని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. డిఎస్‌పి షర్ఫుద్దీన్‌ను సిఐ రమేష్ బాబుతో పాటు సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

ముస్లిములు ఐక్యతగా ఉండాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె : ముస్లిం సోదరులందరూ కలిసిమెలిసి ఉండి అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని తెలుగుపేటలో మసీదు నిర్మాణం కోసం కాలనీవాసులు ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలిసి స్థలాన్ని కేటాయించాలని కోరారు. మసీదు నిర్మాణానికి రెండు సెంట్ల స్థలాన్ని ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి బడేసాతో ఒప్పించి విరాళంగా ఇప్పించారు. దీంతో ముస్లిములు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మైనార్టీ నాయకులు డాక్టర్ మహ్మద్ హుస్సేన్, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి పెద్దన్న, నాయకులు ఎస్ఎండి నజీర్, ఖాజావలి, షేక్షావలి, షేక్ హుస్సేన్, హమీద్, నజీర్, తెలుగు మద్దయ్య, న్యామాద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

మసీదుకు స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యేను కోరుతున్న ముస్లింలు

రూ. 1.91 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల పట్టణంలోని రైతు నగర్, వైఎస్ నగర్‌లలో రూ. 1 కోటి 91 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను అ వార్డు కౌన్సిలర్లు చంద్రశేఖర్ రెడ్డి, తూర్పునాటి సావిత్రమ్మ, ఇన్చార్జి రమణ ఆధ్వర్యంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సోమవారం ఘనంగా ప్రారంభించారు. రైతు నగరంలో వాటర్ పైప్‌లైన్, సచివాలయ కాంపౌండ్ వాల్, ఆర్టిసి కాలనీలో వాటర్ పైప్లైన్ నిర్మాణ పనులు, వైఎస్ నగర్‌లో ఉర్దూ పాఠశాల భవనం, డ్రైన్‌లు, శిల్పానగర్‌లో డ్రైన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో కోట్లాది రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి పనులు చేపడుతుంటే టిడిపి నాయకులకు కళ్ళుండి కూడా అభివృద్ధి కానరావడం లేదని అన్నారు. ప్రజలు టిడిపి వ్యవహార శైలిని గమనిస్తున్నారన్నా రని, 2024 ఎన్నికల నేపథ్యంలో తాము ప్రజల వద్దకు ధైర్యంగా వెళ్లి చేసిన అభివృద్ధిని వివరిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి జెండా నంద్యాలలో ఎగురవేయడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రామ సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, రాజు, రాజశేఖర్ రెడ్డి, ఎన్వి కృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, రమేష్, శివాజీ శ్రీను, మల్లికార్జున రెడ్డి, శంకర్ రెడ్డి, మని మోహన్ రెడ్డి, రాజశేఖర్, సతీష్ రెడ్డి, నరసింహారావు, అంకాలయ్య, అన్వర్ భాష, వెంకటస్వామి శెట్టి, జాకీర్ హుస్సేన్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బాలుడి కిడ్నాప్ కేసులో నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ పట్టణంలో ఈ నెల 15న 4వ తరగతి విద్యార్థి చక్రధర్‌ను కిడ్నాప్ చేసిన సంఘటనలో నిందితులు వెంకట లక్ష్మమ్మ, సుధాకర్‌లను అదుపులోకి తీసుకున్నట్లు ఆళ్లగడ్డ పట్టణ సిఐ రమేష్ బాబు తెలిపారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలుడి కిడ్నాప్‌నకు పాల్పడ్డ నిందితులను ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. వెంకట లక్ష్మమ్మ తన దూరపు బంధువులైన భూపాల్, భూదేవి దంపతులకు డబ్బు అప్పుగా ఇచ్చింది. ఎన్ని రోజులైనా అప్పు చెల్లించకపోవడంతో, ఇంటిని తనకు రిజిస్ట్రేషన్ చేయించాలని వెంకట లక్ష్మమ్మ డిమాండ్ చేసింది. ఉన్న ఇల్లు అప్పులోకి ఇస్తే తన కుటుంబం, తన ఒక్కగానొక్క కుమారుడి పరిస్థితి ఏమిటని భూపాల్ ఆమెతో వాపోయారు. దీంతో వెంకట లక్ష్మమ్మ వారిని భయపెట్టి డబ్బులు రాబట్టుకోవడానికి చక్రధర్ స్కూలుకు వెళుతుండగా మాయమాటలు చెప్పి సుధాకర్ అనే వ్యక్తితో కలిసి కారులో కిడ్నాప్ చేసింది. కారులో మైదుకూరు సమీపంలోని కొండ ప్రాంతాల వద్దకు వెళ్లి చక్రధర్ గొంతు నులిమే ప్రయత్నం చేశారు. దీంతో చక్రధర్ అపస్మారక స్థితిలో వెళ్లాడు. దీంతో చక్రధర్ మరణించాడనుకుని వెంకటలక్ష్మమ్మ కారులో నుండి బాలుడిని లోయలో పడవేసి పారిపోయింది. అయితే బాలుడు గట్టుపైనే పడ్డాడు. కొద్ది సేపటి తర్వాత స్పృహలోకి వచ్చిన చక్రధర్ రోడ్డుపైకి వచ్చి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఆపడంతో అందులోని ప్రయాణికుల ద్వారా తన సమాచారాన్ని తన తండ్రికి తెలిపాడు. దీంతో తండ్రి భూపాల్ ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వెంటనే నిందితుల ఆచూకీ కోసం సిఐ బృందం గాలింపు చేపట్టారు. సోమవారం వారిని, వారు కిడ్నాప్‌నకు ఉపయోగించిన కారును అదుపులోకి తీసుకున్నారు. నిందితులను విచారించి కోర్టు ఎదుట హాజరు పరుచనున్నట్టు సిఐ తెలిపారు.

కిడ్నాపర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

కొత్తూరులో టెంకాయల వేలం

ప్రజాశక్తి - పాణ్యం : మండల కేంద్రంలోని ప్రముఖ శైవక్షేత్రం కొత్తూరు సుబ్బారాయుడు స్వామి ఆలయంలో ఒక సంవత్సర కాలానికి టెంకాయలు అమ్ముకునేందుకు ఇఒ రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో 5 మంది పాల్గొనగా చంద్రశేఖర్ రెడ్డి రూ. 14 లక్షల 80 వేలకు అత్యధికంగా పాడి దక్కించుకున్నారు. గత సంవత్సరం కంటే ఈసారి రూ. 40 వేలు అదనంగా ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇఒ తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది సుబ్బారెడ్డి, గ్రామ పెద్దలు మిలటరీ సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, శివరామిరెడ్డి, కృష్ణయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల దరఖాస్తుకు గడువు పెంపు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : వివిధ కారణాలతో ఇళ్లస్థలాలకు దరఖాస్తు చేసుకోని అర్హులైన జర్నలిస్టులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 26వ తేదీ వరకు గడువు కేటాయిస్తున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వాలంటీర్లు నిజమైన సంక్షేమ సేవకులు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మహానంది

పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చుతున్న వాలంటీర్లు నిజమైన సంక్షేమ సేవకులని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. సోమవారం మహానందిలోని పోచా బ్రహ్మానందరెడ్డి విశ్రాంత భవనంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే వాలంటీర్లకు సేవా రత్న, సేవా మిత్ర, సేవా వజ్ర పురస్కారాలను అందజేసి సన్మానించి, మెడల్, ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే మహానందిలోని శాలివాహన సత్రంలో మండలానికి సంబంధించిన లబ్ధిదారులకు మంజూరయిన వైఎస్ఆర్ ఆసరా 4 కోట్ల 72 లక్షల రూపాయల చెక్‌ను అందజేశారు. ఆసరా లబ్ధిదారులతో కలిసి సిఎం చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల అధికారులు, వైసిపి నాయకులు, వాలంటీర్లు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

వాలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

ఆర్థికసాయాన్ని అందజేస్తున్న టంగుటూరి శీనయ్య

వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - బనగానపల్లె : వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు టిడిపి వాణిజ్య విభాగం నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు టంగుటూరి శీనయ్య పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని టంగుటూరి శీనయ్య కార్యాలయంలో వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ఆర్థిక సహకారంతో టంగుటూరి శీనయ్య అనారోగ్యంతో బాధపడుతున్న ముగ్గురికి రూ. 30 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోలాపురం రాజమ్మకు రూ. 10 వేలు, నంద్యాల గౌస్ మొహిద్దిన్‌కు రూ. 10 వేలు, బనగానపల్లె పఠాన్ హాసన్ ఖాన్‌కు రూ. 10 వేలు చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. వసుధ ఫౌండేషన్ సహకారంతో కులమతాలకు, పార్టీలకు అతీతంగా పేదవారికి అందరికీ ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. గతంలో వేల పుస్తకాలు పాఠశాల విద్యార్థులకు అందజేశామని, స్కాలర్‌షిప్‌లు ఇచ్చామన్నారు. కరోనా కష్టకాలంలో దాదాపు పది మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహకారం అందించామని తెలిపారు. కార్యక్రమంలో మీరాపురం బత్తుల భాస్కర్ రెడ్డి, టీచర్ నాగరాజు, న్యాయవాది, వార్డు మెంబర్ నాగేంద్రరెడ్డి, టిడిపి మండల కోశాధికారి అబ్దుల్ ఖాదర్, యాగంటిపల్లె తపాలా పెద్ద దస్తగిరి, సుధాకర్, కటకెవానికుంట బాలరాజు యాదవ్, జోలాపురం తిరుమలయ్య, పసుపల షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

శిరివెళ్ల సిఐగా జి.చంద్రబాబు బాధ్యతలు

ప్రజాశక్తి - రుద్రవరం : శిరివెళ్ల సిఐగా జి.చంద్రబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిఐ ఎస్.వంశీధర్ నంద్యాలకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రాయచోటిలోని సిసిఎస్‌లో పని చేస్తున్నటు వంటి జి. చంద్రబాబును ఉన్నతాధికారులు శిరివెళ్ళకు సిఐగా బదిలీ చేశారు. బాధ్యతలు చేపట్టిన సిఐను స్టేషన్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడానికి ప్రజలంతా సహకరించాలని కోరారు.

వాలంటీర్ల సేవలు మరువలేనివి

వాలంటీర్లకు సన్మానం చేస్తున్న అధికారులు, నాయకులు

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామ వాలంటీర్ల సేవలు మరువలేనివి అని జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో జవహర్ బాబు అధ్యతన వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రజా ప్రతి నిధులు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు వలంటీర్ల సేవలను కొనియాడారు. అనం తరం జెడ్పిటీసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ప్రత్యేకంగా గ్రామ వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర ప్రజలకు నేరుగా సంక్షేమపథకాలు అందాలంటే ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక బలమైన వ్యసస్థ పనిచేయాలని భావించి గ్రామవలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. ఈ వ్యవస్థద్వారా ప్రజలకు ఇంటివద్దకే సంక్షేమ పథకాలు సచివాలయ సేవలు, పింఛన్ పంపిణీ వంటి కార్యక్రమాలు చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగ నిలుస్తున్నారన్నారు. గ్రామ వాలంటీర్లు పారదర్శకంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ వారి మన్నలు పొందుతున్న వ్యవస్థ వలంటీర్ వ్యవస్థ అన్నారు. మండలంలో 5 సేవరత్న 141 సేవమిత్ర ఆవార్డులు వచ్చాయని, వాటికి రూ.24.30,000 ప్రభుత్వం నగదు రూపంలో వారి సేవలకు గాను పురష్కారం ఇచ్చిందన్నారు. అనంతరం ప్రభుత్వం గ్రామవలంటీర్ల సేవలకు గాను ఇచ్చిన ప్రశాంస పత్రాలను మెడల్‌ను అందించి, దుశ్శాలువలతో వారిని సన్మానించారు. మోగా చెక్కును కూడా గ్రామవలంటీర్లకు అందించారు. ఈ కార్యక్రమంలో సూపరెండెంట్ సుబ్రమణ్యం, కార్యాలయ సిబ్బంది. కో-ఆప్షేడ్ మెంబర్ మహమ్మద్ గౌస్, వైయస్సార్సీపి నాయకుడు నారాయణరెడ్డి. పంచాయతీ కార్యదర్శులు.గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

'సిద్ధం' సభకు వెళ్లొస్తూ.. వైసిపి కార్యకర్త మృతి

- కుటుంబాన్ని పరమార్శించిన ఎంపిపి, బాబు రెడ్డి - రూ. 50 ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - బేతంచర్ల

మృతదేహానికి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

మండల పరిధిలోని గూటుపల్లి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త హవల్దార్ ఈసుం బాషా అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం నాడు జరిగిన సిద్ధం సభకు వెళ్లి సభ ముగిసిన అనంతరం తిరిగి స్థానికులతో బస్సులో బయలుదేరి వస్తుండగా గుత్తి వద్దకు చేరుకోగానే గుండెపోటుతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మండలం ఎంపీపీ బుగ్గల నాగభూషణం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబు రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయ కులు సోమవారం గ్రామానికి వెళ్లి పరామర్శించారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సహకారంతో రూ.50 వేల ఆర్థికసాయంను ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మూర్తు జావలి కుటుంబానికి అందజేశారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు కలరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ కాజా హుస్సేన్, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ మురళీకృష్ణ, మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ బీరువలి నాగేశ్వర రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు గూని నాగరాజు, వార్డ్ కౌన్సిలర్ ప్లాట్ల దస్తగిరి, వైస్ ఎంపీపీ రంగస్వామి, సర్పంచ్ శ్రీరాములు, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, సచివాలయాల టౌన్ కన్వీనర్లు ఆజాం బాషా, డక్కి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఎద్దుల బల ప్రదర్శన పోటీలు ప్రారంభం

పోటీలను ప్రారంభిస్తున్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

మిడుతూరు మండలంలోని రోల్లపాడు గ్రామంలో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దారసుధీర్ ఎద్దుల బలప్రదర్శన పోటీలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వృషభాల ప్రదర్శనలు నిర్వహించడం వలన రైతులలో ఎంతో ఉత్సాహంగా ఒంగోలు జాతి అంతరించకుండా ఎద్దులను పోషిం చడంలో రైతులు పోటీ పడుతుంటారని అన్నారు. సాయంత్రం స్వామివారి రథోత్సవం నిర్వహించారు. అంతకు ముందు వారు బరకసంజీవరాయ దేవాలయం నందు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో గ్రామ సర్పంచు వెంకటరామిరెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ పేరెడ్డి మురళి క్రిష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి జడ్పిటిసి పర్వతనేని యుగందర్ రెడ్డి, ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ,మల్లు శివనాగిరెడ్డి,మాజీ మార్కెట్ యార్ చైర్మన్ తువ్వ శివరామకృష్ణా రెడ్డి,మండల కన్వినర్ తువ్వా లోకేశ్వర రెడ్డి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, రవికుమార్,రామచంద్రా రెడ్డి, పీరుషాబ్‌పేట సోసైటీ చైర్మన్ తమిదల నాగతులసి రెడ్డి,వైస్ ఎంపిపి నబీరసూర్, సుంకేసుల రాముడు, స్వామిరెడ్డి, లింగారెడ్డి,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

బేతంచెర్లలో..

చాగలమర్రి : తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

ఎబిఎన్ ఫొటోగ్రాఫర్‌పై దాడి అమానుషం

(5వ పేజీ తరువాయి..) అబ్రహం, శ్రీనివాసులు, మౌలాలి, మాదాల శ్రీనివాసులు, సుబ్బారాయుడు, జాషువ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** ఏబిఎన్ ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముల్లా నిజాముద్దీన్, తాలూకా అధ్యక్షులు కర్ణం శ్రీనివాసరావు, కోశాధికారి నాగరాజుతో పాటు పలువురు పాత్రికేయులు డిమాండ్ చేశారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ రాజీవ్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. పాత్రికేయులు మోహన్ రెడ్డి, అక్షింతల శ్రీనివాసులు, ఖాసీంవలి, ప్యాపిలి ప్రసాద్, డిడి 8 భాష, శ్రీధర్, రుద్రవరం భాష, హుస్సేన్ బాషా, మహమ్మద్ హుస్సేన్, భాస్కర్, సుధాకర్ రెడ్డి, ఎర్రగుంట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** బనగానపల్లె పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ రవీంద్రారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ జి.మద్దయ్య యాదవ్, డివిజన్ ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, నర్సింహారెడ్డి, కార్యదర్శి షాషావలి, మండల అధ్యక్షులు గౌరవాధ్యక్షులు ఎం రఘురామిరెడ్డి, అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రఘురామిరెడ్డి, మధు, బాలయ్య, రమణ, నగేష్, శ్రీకాంత్, వేణుగోపాల్ రెడ్డి, మనోహర్, సుధాకర్, ప్రసాద్, విలేకరులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, వెంకట రాముడు పాల్గొన్నారు. **పాణ్యం :** పాణ్యం మండల విలేఖరులు, టిడిపి నాయకులు, సిఐటియు మండల కార్యదర్శి ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ ఫణికుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లాయర్ బాబు, రమణ మూర్తి, ఇప్ప సుధాకర్, ఖాదర్, సమాజ్ వాదీ పార్టీ జిల్లా అధ్యక్షుడు శివకృష్ణ యాదవ్, సిఐటియు భాస్కర్, ప్రజాసంఘాల నాయకుడు వెంకటాద్రి, విలేఖరులు శ్రీనివాసులు, రంగస్వామి, శ్రీను, ఎపిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య, వేణుగోపాల్, నవీన్, నబీ పాల్గొన్నారు.

దాడిని ఖండించిన కాంగ్రెస్ : నంద్యాల కలెక్టరేట్ : ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైసిపి కార్యకర్తలు, గుండాల్లా దాడి చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జే.లక్ష్మి నరసింహ తీవ్రంగా ఖండించారు. **ఆత్మకూర్ :** ఆత్మకూరు గౌడ్ సెంటర్‌లో పాత్రికేయులు నిరసన తెలిపారు. ప్రజా సంఘాల నేతలు, మేధావులు, విద్యావేత్తలుఈ సంఘీభావాన్ని ప్రకటించారు. ఫోర్త్ ఎస్టేట్ మీడియాపై దాడులు చేయించడం సిగ్గుచేటని మండిపడ్డారు. కర్నూలు- గుంటూరు రహదారిపై రాస్తారోకో నిర్వహించి అనంతరం ర్యాలీగా వెళ్లి ఆత్మకూరు తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమానికి తెలుగుదేశం నాయకులు జెట్టి వేణుగోపాల్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి పటాన్ నాగూర్ ఖాన్, టిడిపి బీసీ సెల్ ప్రతినిధి రామకృష్ణ, సుబ్బరాజు,సోము జనసేన నాయకులు శ్రీరాములు,సిపిఎం ప్రతినిధులు ఏసురత్నం,రైతు సంఘం అధ్యక్షులు మా భాష, రామ్ నాయక్, సిపిఐ కార్యదర్శి ప్రతాప్, మాల మహానాడు ప్రతినిధి ఎం ఎలీషా, ఏపీ ఎమ్ ఎఫ్ తాలూకా అధ్యక్షులు మగ్బుల్ భాష ప్రధాన కార్యదర్శి డేవిడ్ రాజ్, ఏపీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ నాయకులు జోసెఫ్ చంద్రశేఖర్. ఉపాధ్యక్షులు నాగరాజు ,జిల్లా ఉపాధ్యక్షులు ఎం ఓబులేసు, జిల్లా మీడియా ఇంచార్జ్ సుధాకర్, ట్రెజరర్ పీటర్, సీనియర్ పాత్రికేయులు , పటాన్ సల్మాన్ ఖాన్, మహేష్, చంద్రశేఖర్, శివకుమార్ ఏపీఎంఎఫ్ గౌరవ అధ్యక్షులు శీలం శేషు, తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల పట్టణంలో** పాత బస్టాండ్ నందు ఏపీడబ్ల్యూజే సీనియర్ నాయకుడు వెంకట రాముడు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో ధర్నా నిర్వహించి, అనంతరం సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఎల్లా నాగయ్య, సిపిఐ,సిపిఎం మండల కార్యదర్శి భార్గవ్, ఈశ్వరయ్యలు,లంకా సుబ్బా రాయుడు తదితరులు పాల్గొని మాట్లాడారు. వైసిపి నిరంతరం విలేకరులపై దాడులకు పాల్పడుతూనే ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి తీరని మచ్చని,దాడికి పాల్పడిన నిందితులపై హత్యాచారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. **శ్రీశైలం ప్రాజెక్ట్ :** సుండిపెంటలోని స్థానిక భగత్‌సింగ్ కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకుడు వై.ఆశీర్వాదం మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్‌పై జరిగిన దాడి మీడియా స్వేచ్ఛను హక్కులను కాలరాయడమే అన్నారు. దాడులకు తెగపడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. **చాగలమర్రి :** మండల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు బైక్‌పై ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక తహసిల్దార్ వెంకటరమణమ్మకు మెమోరండం అందజేశారు. దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. **చాగలమర్రి పట్టణంలో** పాతబస్టాండు వద్ద నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఆన్సర్ బాషా మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ అల్లరి ముకలు దాడి చేయడం అమానుషమని పేర్కొన్నారు. **గడివేములలో** కొత్త బస్టాండ్ సర్కిల్లో ఏపీయూడబ్ల్యూజే, ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి టిడిపి, సిపిఐ, ఇండియా ప్రజాబంధు పార్టీ, మద్దతు నిచ్చాయి. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయుడు, ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకుడు ఎల్ల సుబ్బయ్య, టిడిపి మండల అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, ఇండియా ప్రజాబంధు పార్టీ నంద్యాల పార్లమెంటు కన్వీనర్ పల్లె నాగరాజు మాట్లాడారు.

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

14 అంశాలకు కౌన్సిల్ ఆమోదం

మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

మున్సిపల్ కౌన్సిల్ నందు 14 అంశాలను ఆమోదించినట్లు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. సోమవారం డోన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కౌన్సిల్ సమావేశంలో 14 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసినటువంటి కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రిజర్వేషన్ పాటిస్తూ అక్కడ మార్కెట్ విలువ ఆధారంగా నిర్ణయించిన చదరపు అడుగుల ధర ప్రకారం 12 నెలల గుడ్విల్ మొత్తం వసూలు చేయుటకు నిర్ణయించారని, పట్టణం లోని ఎక్సటెన్షన్ ఏరియాలలో 5 లక్షల రూపాయలతో గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేయుట కొరకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జయరామ్,మున్సిపల్ వైస్ ఛైర్మెన్ లు కొట్రికే హరికిషన్,ఎస్ఎండి జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు వైయస్సార్ రఫీ,డిఈ రసూల్,ఏఈ సురేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపిని ఓడించేందుంకు ప్రజలు సిద్ధం

- శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూరు

వచ్చే ఎన్నికల్లో వైసిపిని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడులో వైకాపా ఆధ్వర్యంలో జరిగిన సిద్ధం సభపై స్పందించిన సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం జగన్ రెడ్డి గడిచిన 58 నెలలు నిరుంకుశ పాలన చేసి సిద్ధం అంటూ సభలు పెడుతున్నారు.. వచ్చే ఎన్నికల్లో ఆయన ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి ప్రజలు కూడా కసితో సిద్ధంగా ఉన్నారని, ఎవరిది అభివృద్ధి పాలనో.. ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు బాగా తెలుసన్నారు. జగన్ రెడ్డివి బూటకపు ప్రసంగాలు, దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఓటమి భయంతో బదిలీలు అంటూ 77 మందిని జగన్ మడతపెట్టాడు, మిగిలిన వాళ్లను 50 రోజుల్లో ఇక ప్రజలు మడత పెడతారని విమర్శించారు. బటన్ నొక్కుతున్నానంటూ రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్, సంక్షేమ గురించి మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. జగన్ పేరు చెపితే అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు గుర్తుకువస్తాయని బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు.

ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు సిద్ధం : మాజీ ఎమ్మెల్యే బీసీ

బనగానపల్లె : వైసిపి ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సిద్ధం బహిరంగ సభ నిజంగా సక్సెస్ అయ్యి ఉంటే జగన్ రెడ్డి రౌడీ గ్యాంగ్ వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బందిపై ఫ్రస్టేషన్‌తో దాడులు ఎందుకు చేశారని ప్రశ్నించారు. జగన్ పేరు చెపితే అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు గుర్తుకువస్తాయని ఆరోపించారు. కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయలసీమ సలాం, నాయకులు అల్తాఫ్ హుస్సేన్, టిప్ టాప్ కలాం, సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి.. విధ్వంసపు పాలనపై బహిరంగ చర్చకు సిద్ధం

- ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

డోన్ : అభివృద్ధి పాలన ఎవరిదో విధ్వంసపు పాలన ఎవరిదో బహిరంగ చర్చకు వైసిపి నాయకులు సిద్ధమా అని డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి సవాల్ విసిరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం అని ఫ్లెక్సీలు పెట్టి అశుద్ధం మాటలు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రంలో నిర్వహించిన అభివృద్ధిపై చర్చించేందుకు వైసిపి నాయకులకు దమ్ముందా? అని ప్రశ్నించారు. రాబోవు ఎన్నికలలో ఫ్యాన్ రెక్కలు విరిచి ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

వైద్యశాలను పరిశీలిస్తున్న అడిషనల్ డిఎంహెచ్‌ఓ శారదా భాయ్

సరైన చికిత్సతో క్షయను నివారించవచ్చు

ప్రజాశక్తి - పగిడ్యాల

టిబి వ్యాధిగ్రస్తులు సక్రమంగా సరైన పద్ధతిలో చికిత్స తీసుకుంటే వ్యాధిని నివారిం చవచ్చని అడిషనల్ డీఎంహెచ్ ఓ శారదా భాయ్ అన్నారు. టిబి ముక్తి పంచాయతీలో భాగంగా సోమవారం పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఎంహెచ్ ఓ శారదా భాయ్ మాట్లాడారు. టిబి ముక్తి పంచాయితీ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. టీవీ ఎలా నివారించాలి వాటిని ఎలా పరీక్షించాలి చికిత్స ఎలా అందించాలని టిబి పంచాయతీ ముఖ్య ఉద్దేశమన్నారు. టిబి నివారణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు పరీక్షలు ఎలా చేస్తున్నారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. టిబి ఆరు దశల్లో ఉంటుందని మొదటి దశలో ఏ విధంగా చూడాలి రెండవ దశలో గల పరీక్ష ఎలా చేయాలి వీటిపై వైద్య సిబ్బందికి ఆమె సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి ఎం శాఖ డాక్టర్ సుహాసిని, మండల వైద్యాధికారి డాక్టర్ మోహన్, సిహెచ్‌ఓ రామగురప్ప, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

21న వాలంటీర్లకు సన్మానం

ప్రజాశక్తి - నందికొట్కూర్ టౌన్

నందికొట్కూరు పురపాలక సంఘం పరిధిలోని కెవిఆర్ గార్డెన్ నందు 21వ తేదీ బుధవారం సచివాలయాలలో పనిచేయుచున్న గ్రామ, వార్డు వాలంటీర్లకు సన్మాన కార్యక్ర మం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ కిషోర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సేవ మిత్ర పురస్కారాలతో వాలంటీర్లను సన్మానించడం జరుగుతు ందని ఉదయం 10 గంటలకుకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఐటి ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్స్

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఒకేషనల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సు చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్స్‌ను సోమవారం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. దీని వల్ల విద్యార్థులకు నిత్యజీవితంలో కంప్యూటర్ నందు వర్డ్,విండోస్,ఎక్సెల్,టైపింగ్ నందు మంచి ప్రావీణ్యత సంపాదించుకుని ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసించి,పై తరగతుల్లో జావా,సి,సిం,సింంలాంటి కోర్సులను అవలీలగా నేర్చుకుని,సాఫ్ట్వేర్లు రూపొందించగలరని తెలిపారు. ప్రాక్టికల్స్ అసెసర్‌గా దీపక్ శర్మ,అనిల్,ఒకేషనల్ ట్రైనర్‌గా అల్లిపీరా,మహేష్ వ్యవహరించారు.

9 గంటల విద్యుత్ అమలు చేయాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - బేతంచెర్ల

వినతి పత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

మండలంలోని రైతులకు 9 గంటల విద్యుత్ సరఫరా చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి సుబ్బరాయుడు, మండల కార్యదర్శి అంబాపురం పుల్లెం రామ్మోహన్ విద్యుత్ అధికారులను కోరారు. రైతుల సమస్యలపై తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేయాలని ఏడి మధుసూదన్ రెడ్డికి రై సంఘం మండల కార్యదర్శి అంబాపురం రామ్మోహన్ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత వారం రోజు కిందట కరెంటు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు మూడు లైన్ల కరెంటు వచ్చేదని, రైతులు పంట పొలాలకు విద్యుత్తును వినియోగించుకునే వారన్నారు. అయితే ప్రస్తుతం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా చేయడం వల్ల 9 గంటల విద్యుత్ సరఫరాను ఏడు గంటలకు తగ్గించడం వలన రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఏడు గంటల కరెంటును కూడా ఉదయం ఆరు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఇస్తే బాగుంటుందని విద్యుత్ అధికారి ఏడిని కోరారు. ఉన్నతాధికారులకు సమస్యలు తెలియజేస్తాననిఏడి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బి శీనన్న, కళ్ళమేంటి గోపాల్, శీలన్న ,ఎల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సుంకన్న మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎండి ఆనంద్ బాబు తదితరులు

'సుంకన్న సేవలు మరువలేనివి'

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షులు కె సుంకన్న సేవలు మరువలేనివని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఆనంద్ బాబు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కే రంగమ్మ, జిల్లా నాయకురాలు జయమ్మ కొనియాడారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని ఏబీఎం పాలెంలో ఉన్న ఆయన గృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వివరాలు తెలుసుకుని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుంకన్న 65 సంవత్సరాల వయసులో సహితం ఢిల్లీలో జరిగిన సామాజిక ఆందోళనకు హాజరైన, నిబద్ధత కలిగిన నాయకుడని, డప్పు కళాకారుల సంఘం ప్రారంభం నుండి నేటిదాకా నిర్వహించిన అనేక పోరాటాలలో పాల్గొని విజయాలలో తోడై నడిచిన కార్యకర్త అన్నారు. ఎవరికి ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా, 18 సంవత్సరాల పిల్లవానిలా కదిలే మనస్తత్వం సుంకన్నద న్నారు. సామాజిక సేవలోను, సంఘ సేవలో ను నిరంతరం కొనసాగిన సుంకన్న, తాను చనిపోయిన తర్వాత తన కళ్లను సైతం దానం చేసి సేవా తత్పరతను మరొకసారి చాటుకున్నాడన్నారు. సుంకన్న మృతి డప్పు కళాకారుల సంఘా నికి తీరని లోటని, సుంకన్న ఆశయాలను ముందుకు తీసుకువెళ్దామని వారు పేర్కొన్నారు. కే సుంకన్న నేత్రాలను కర్నూలు జనరల్ హాస్పిటల్‌కు కుటుంబ సభ్యులు దానం చేశారు.

పలువురు నివాళి : సుంకన్న మృతి విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరరావు, కెవిపిఎస్ నాయకురాలు రంగమ్మ, హుస్సేనమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏసేపు తదితరులు సోమవారం సుంకన్న పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని బసవన్న కట్ట వీధి యూత్ సభ్యులు ఆవుల నరసింహ ప్రతాప్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. స్థానిక బసవన్న కట్ట రామాలయం ఆవరణలో ఛత్రపతి శివాజీ బ్యానర్కు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఛత్రపతి శివాజీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దొడ్ల ప్రవీణ్, డీఎం షరీష్, తేజ, నవీన్, సురేంద్ర, శ్రీకాంత్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పాములపాడు : మండలంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, డీలర్ నాగభూషణరావు ,సురేష్ రావు, మోహన్ రావు, శ్రీనివాస రావు, ఉపేంద్ర రావు, కోటీశ్వరరావు, సతీష్ ,గోపాలు ,హనుమంతురావు ,మధుసూదన్ రావు, చంద్రశేఖర రావు, శ్రీహరి రావు, వెంకటేశ్వరరావు, వెంకోబారావు, నాగేశ్వరరావు, ఎల్లమ్మ రాజు ,రాజేష్ ,లింగేశ్వరరావు పాల్గొన్నారు.

పాములపాడు : శివాజీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - శ్రీశైలం

ప్రభుత్వ నిబంధన వ్యతిరేకంగా నిర్వహిస్తున్న చైతన్య ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ శ్రీశైల మండల అధ్యక్షుడు షేక్ వల్లి డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ శ్రీశైలంలోని చైతన్య ఇంగ్లీష్ ప్రైవేట్ యుపి స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు పూర్తి వ్యతిరేకం గా మౌలిక సదుపాయాలు లేవన్నారు. అతి చిన్న తరగతి గదులులలో విద్యార్థులకు విద్యా బోధనలు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న యాజ మాన్యం చైతన్య పాఠశాలపైన వెంటనే చర్యలు తీసుకోని సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలని కోరారు.

వెనుకబడ్డ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి : ఎంఇఒ

ప్రజాశక్తి – చాగలమర్రి

చదువులో వెనుకబడ్డ పిల్లల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని చాగలమర్రి ఎంఈఓ అనురాధ సూచించారు. సోమవారం చాగలమర్రిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ చైర్మన్ ప్రధానోపా ధ్యాయుడు కోటయ్య ఆధ్వర్యంలో కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ చదువులో వెనుకబడ్డ పిల్లల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారు కూడా చదవడం రాయడం నేర్చుకోవాలని సూచించారు. కాంప్లెక్స్ సమావేశంలో తెలుసుకున్న కొత్త కొత్త విషయాలను దృష్టిలో ఉంచుకొని తరగతి గదిలో విద్యా బోధన చేయాలని ఆమె కోరారు. ఇంగ్లీషు భాష పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి పిల్లలకు నేర్పించాలన్నారు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి స్థానిక పాత బస్టాండు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడైన మౌలాలి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న ఎంఈఓ

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No.29/2022 O.S.No.184/2016

B. బాలిరెడ్డి. ...D.H.R

V/S

K.మాధవరెడ్డి, S/o. K.నరసింహారెడ్డి,
Aged about 47 years, వ్యాపారం,
R/o.సాయి పబ్లిక్ స్కూల్,
ఇంటి నెం.8-9-120, శ్రీనివాసనగర్,
ఆళ్లగడ్డ గ్రామం మరియు మండలం,
నంద్యాల జిల్లా.

ఆర్డర్ 21 రూల్ 22 నోటీసులు

పై నెంబరు అమలు అర్జీలో ఋణదాత తనకు రావలసిన డిక్రీ మొత్తం రాబట్టుకొనుటకై మీ యొక్క E.P యొక్క షెడ్యూల్ లో కనబరిచిన స్థిరాస్తులను నోటీసు అమలు అర్జీ దాఖలు చేసినందున మీపై నోటీసు ఆర్డర్ 21,రూల్ 22 కొరకు 28-02-2024 వ తేదీన వాయిదా ఉన్నది. కావున పై తేదీన పై కోర్టు వారి ఎదుట హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల స్వయంగా గాని వకీలు ద్వారా గాని తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున పై అమలు అర్జీ నోటీసులు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 28-02-2024

ఇట్లు
N.K. **వేణుగోపాల్,**
H.C.V. **శేఖర్ బాబు,**
పిటిషనర్ తరపున న్యాయవాదులు
ఆళ్లగడ్డ.
నంద్యాల జిల్లా.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE :::: KOILKUNILA
O.S.NO. 135 /20

Koduru Satya Raju S/o Maddilety,
Aged 64 yrs, Hindu, agriculturist &
Ret. Employee, R/o M.Govindinne village,
Koilkluntal Mandal, Kurnool dt. ...Plaintiff

VS

Posi Raja Shakar So Posi Rajendra Shakar,
R/o Atamakuru village & mandal,
Kurnool dt., died by L.Rs.
1. Posi Bhagyamma, aged 58 yrs,
W/o late, P.Raja Shakar, Christian, zirayat, house-wife,
2. Posi PraveenKumar, S/o Late P.RajaShakar, aged 30 yrs.
3.Posi Rajesh Kumar S/o Late P.RajaShakar, aged 28 yrs,
All are R/at H.No.1-19, Near C.S.I. Church, Atmakuru village & Mandal,
Kurnool Dt. Defendants

దావాసమన్లు

పై నెంబరు దావా ప్రతివాదుల సమన్లు కు 21.02.2024వ తేదిన వాయిదా ఉన్నది. కావున ఈ పత్రిక ప్రకటన ముఖముగా ప్రతివాదులకు తెలియ చేయడము ఏమనగా మీరు 21.02.2024వ తేదిన ఉదయం 10.30 గంటలకు పై కోర్టువారి ఎదుట ఖుద్దున కాని, వకీలు ద్వారా గాని హాజరై కేసు వాదించుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 21.02.2024

R.Premnath Babu,
వాది పరం అడ్వకేటు,
కోవెలకుంట్ల.